క్లుప్తంగా

ఆకట్టుకుంటున్న స్వదేశీ హస్తకళా మేళా



హన్మకొండ : హనుమకొండ ఎన్జీఓస్ కాలనీ రోడ్డులోని రెడ్డి మ్యారేజీ హాల్‌లో నిర్వహిస్తున్న స్వదేశీ హస్తకళా మేళా నగర వాసులను ఆకట్టుకుంటుంది. దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన చేతి వృత్తుల వారి ఉత్పత్తులు ఈ ప్రదర్శన, అమ్మకాల్లో ప్రదర్శించారు. పట్టు చేనేత వస్త్రాలు, హస్తకళలు, ఒరిస్సా టై, డ్రై దుస్తుల సామాగ్రి, ఒరిస్సా చీరలు, పశ్చిమ బెంగాల్ కాటన్ చీరలు, ఇతర చేతి వృత్తుల ఉత్పత్తులు ఈ ప్రదర్శనలో అందుబాటులో ఉన్నాయి. చేనేత వస్త్రాలపై 10 శాతం, హస్తకళా ఉత్పత్తులపై 20 శాతం తగ్గింపు ఇస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అన్ని డెబిట్, క్రెడిక్ కార్డులను అనుమతిస్తున్నామన్నారు.

దుర్గామాత నిమజ్జనం



పూజలు నిర్వహిస్తున్న భక్తులు

మడికొండ : మడికొండ చౌరస్తాలో సుభాష్ యూత్ ఆధ్వర్యంలో, వేణుగోపాలస్వామి దేవాలయంలో ఫైవ్ స్టార్ యూత్, అంబేడ్కర్ విగ్రహం వద్ద భద్రకాళి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహాలను శుక్రవారం నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు కుమార్, చెనమల్ల భాస్కర్, నరేష్, సాంబరాజు, రవి, నాగరాజు, హన్సిత్, రాజ్‌కుమార్, కిషన్, రాకేష్, రమేష్, సౌమ్య, యమున, రవీందర్, వివేక్, తదితరులు పాల్గొన్నారు.

దుర్గామాత లడ్డూ వేలం



లడ్డూను దక్కించుకున్న నెల్లుట్ల శరత్ చంద్ర

హన్మకొండ : హనుమకొండ టీఎన్జీఓస్ కాలనీలో నాగయూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. శుక్రవారం లడ్డూకు వేలం నిర్వహించగా శరత్ చంద్ర కు టుంబ సభ్యులు రూ.13,116కు దక్కించుకున్నారు. నిర్వాహకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

సన్మానం



కాజీపేట : కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం ఓపెన్ కేటగిరీలో ఎంబీబీఎస్ ఉచిత సీటును సాధించిన కందగట్ల భవానిని ఏసీపీ సత్యనారాయణ అభినందిస్తూ ఘనంగా సన్మానించారు. ట్రాఫిక్ విభాగంలో హోంగార్డుగా పనిచేసే మోహన్ కూతురు పేదరికాన్ని లెక్కచేయకుండా కష్టించి చదివి డాక్టర్ సీటును దక్కించుకుంది. కార్యక్రమంలో సీఐలు పిట్ట వెంకన్న, సుజాత, ఎస్సైలు కనకచంద్రం, సంపత్‌లతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

గ్రూప్ -1 ర్యాంకర్‌కు ఘన సత్కారం



కాజీపేట అర్బన్ : కాజీపేట మండలం కడిపికొండ ముదిరాజ్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గ్రూప్–1లో 29వ ర్యాంకు సాధించి డీఎస్పీగా నియామకమైన పులి సాయితేజను శుక్రవారం హనుమకొండలోని తన నివాసంలో ఘనంగా సన్మానించారు. పులి జ్యోతి–కిషన్‌ల కుమారుడు సాయితేజ గ్రూప్స్‌లో 29వ ర్యాంకు సాధించి డీఎస్పీగా నియామకమవడం ముదిరాజ్‌లకు గర్వకారణంగా ఉందని సంఘం నాయకుడు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు సాధినేని సుధాకర్ తెలిపారు. ముదిరాజ్ బిడ్డలు ఉన్నత శిఖరాలను అధిరోహించి నిరుపేదలకు సేవలందించాలని అన్నారు. కార్యక్రమంలో కడిపికొండ ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, వేణుగోపాలస్వామి, కుమారస్వామి, సురేందర్ పాల్గొన్నారు.

విజయానికి ప్రతీక దసరా

- పలు ప్రాంతాల్లో రావణాసుర వధ
- హాజరైన మంత్రి కొండా సురేఖ, మేయర్ గుండు సుధారాణి

సాక్షి, నెట్‌వర్క్ : గ్రేటర్ పరిధిలోని ఆయా ప్రాంతాల్లో ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం ఏర్పాటు చేసిన దసరా వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఆయా ప్రాంతాల్లో జరిగిన వేడుకలకు ముఖ్యఅతిథులుగా మంత్రి కొండా సురేఖ ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, నగర మేయర్ గుండు సుధారాణి, వర్ధన్నపేట, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, కేఆర్.నాగరాజు, బీజేపీ నేత, అర్బన్ కోపరేటివ్ బ్యాంకు చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు వేర్వేరుగా మాట్లాడుతూ చెడుమీద మంచి ఎప్పటికీ విజయం సాధిస్తుందని అన్నారు. అనంతరం రావణాసుర ప్రతిమ దహన కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా చోట్ల జమ్మి చెట్టుకు అర్చకులు, పూజా కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మాజీ ఎంపీ పసునూరి దయాకర్, మాజీ ఎమ్మెల్యేలు అరూరి రమేశ్, నన్నపునేని నరేందర్, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, అన్ని పార్టీల ముఖ్యనాయకులు, తదితరులు పాల్గొన్నారు.



రంగశాయిపేట రావణవధ కార్యక్రమంలో మంత్రి సురేఖతో కలిసి మాట్లాడుతున్న మేయర్ సుధారాణి



శివనగర్ బతుకమ్మ ఆట స్థలంలో రావణవధ కార్యక్రమాన్ని తిలకిస్తున్న ప్రజలు



రంగశాయిపేట మహంకాళి దేవాలయం వద్ద రావణుడి ప్రతిమకు నిప్పు అంటిస్తున్న మంత్రి సురేఖ, నగర మేయర్ సుధారాణి



రంగశాయిపేటలో దహనమవుతున్న రావణాసురుడి ప్రతిమ



హన్మకొండ అర్బన్ : పద్మాక్షి అమ్మవారిని దర్శించుకుంటున్న మంత్రి శ్రీధర్‌బాబు



కాజీపేట రూరల్ : జమ్మిచెట్టు పూజలో పాల్గొన్న కమిటీ సభ్యులు, స్థానికులు



రామన్నపేట : జమ్మి పూజలో ప్రముఖులు



మడికొండ : రావణవధ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు, పక్కన జంగా రాఘవరెడ్డి



కాజీపేట : విష్ణుపురిలో రావణాసురుడి ప్రతిమ వద్ద జనం



హసన్‌పర్తి : ఎర్రగట్టు గుట్ట వద్ద..



న్యూశాయంపేట : చిన్నవడ్డేపల్లి చెరువు వద్ద దహనమవుతున్న రావణాసురుడి ప్రతిమ



హన్మకొండ అర్బన్ : సాయిబాబా ఆలయంలో శమీ పూజలు చేస్తున్న అర్చకులు



వరంగల్ చౌరస్తా : వరంగల్ డాక్టర్స్ కాలనీలో దహనమవుతున్న రావణాసురుడి ప్రతిమ



కాజీపేట : రెవెన్యూ కాలనీ రామాలయం ఆవరణలో..



హన్మకొండ : జమ్మి చెట్టుకు పూజలు చేస్తున్న కాలనీవాసులు



దుర్గామాత తల్వార్, జమ్మి కొమ్మను మంగళహారతులతో ఊరేగిస్తున్న స్థానికులు

వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ కోసం పనిచేయాలి

న్యూశాయంపేట : ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ కోసం కలిసికట్టుగా సమన్వయంతో పనిచేయాలని ఆల్ ఇండియా పర్సనల్ లా బోర్డు వరంగల్ చాప్టర్ కన్వీనర్ మౌలానా ఫసియొద్దీన్ ఖాస్మీ కోరారు. గురువారం హనుమకొండలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బోర్డు సూచనలను అనుసరిస్తూ ఆస్తుల డేటాను ఉమ్మీద్ పోర్టల్‌లో నమోదుకు సమాయత్తం కావాలన్నారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా పర్సనల్ లా బోర్డు ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగిన ఒక రోజు వర్క్ షాప్‌లో పేర్కొన్న అంశాలను వరంగల్ నుంచి పాల్గొన్న ఐదుగురు ప్రతినిధులు వివరించారు. సమావేశంలో కో–కన్వీనర్ జలీల్‌ఖాన్, డాక్టర్ అనీస్ సిద్దీఖీ, మౌలానా అతీఖుర్ రహమాన్, అబ్దుల్ ఖుద్దూస్, సయ్యద్ సుభానుద్దీన్, మునవర్, కలీముల్లాఖాన్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కన్వీనర్ ఫసియొద్దీన్ ఖాస్మీ

ఆదర్శ ప్రతిభా అవార్డుల ప్రదానోత్సవం

నయీంనగర్ : 53వ డివిజన్ ఆదర్శ కాలనీలో గురువారం విజయదశమి సందర్భంగా కాలనీ కమిటీ అధ్యక్షుడు తూడి విద్యాసాగర్ రెడ్డి అధ్యక్షతన ఆదర్శ ప్రతిభా అవార్డుల ప్రదానోత్సవం ఘనంగా నిర్వహించారు. కాలనీకి చెందిన లడే దీక్ష, భోగం శ్రీవర్షిని, మడూరి భువనకృతిలు ఈ సంవత్సరం నీట్‌లో ఉత్తమ ర్యాంకులు సాధించి ఎంబీబీఎస్‌లో ప్రవేశం పొందిన సందర్భంగా వారిని అవార్డు, శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో నాగార్జునరెడ్డి మాట్లాడుతూ కాలనీలోని విద్యార్థులు బాగా చదివి వైద్యరంగంలోకి రావడం అభినందనీయమన్నారు. ప్రధాన కార్యదర్శి రాష్ట్రపతి అవార్డు గ్రహీత పరికిపండ్ల వేణు మాట్లాడుతూ ప్రస్తుత వైద్యరంగ పరిస్థితులలో ఇంటికో డాక్టర్ ఉండాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం కాజీపేట ట్రాఫిక్ ఎస్సైగా పదవీ విరమణ పొందిన వైనాల చంద్రమౌళిని కమిటీ వారు సత్కరించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు రాంరెడ్డి, కుమారస్వామి, తిరుపతి రెడ్డి, సంజీవ రెడ్డి, శ్రీను, రమేష్, హరిత, సుమలత, శాంత, ప్రమీల పాల్గొన్నారు.

అభివృద్ధికి నోచని టేకులగూడెం



టేకులగూడెం గ్రామంలో సీసీ రోడ్డు లేని వార్డు



64వ డివిజన్‌లో పూర్తిగా దెబ్బతిన్న సైడ్ కాల్వ

- గ్రేటర్‌లో విలీనంతో నిలిచిన అభివృద్ధి
- డ్రెయినేజీలు, రోడ్లు లేక ఇబ్బందులు

మడికొండ : కాజీపేట మండలం టేకులగూడెంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పదేళ్ల క్రితం గ్రేటర్ వరంగల్‌లో విలీనమైన టేకులగూడెం ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడో 30 ఏళ్ల క్రితం వేసిన రోడ్లు, సైడు కాల్వలు పాడైపోయాయి. ఇప్పటికీ గ్రేటర్‌లోని 64వ డివిజన్‌లో ఎలాంటి అభివృద్ధి పనులు చేయడం లేదని ప్రజలు వాపోతున్నారు. ప్రజాప్రతినిధులు గ్రామంలో కాల్వలు, రోడ్ల నిర్మాణం చేపట్టి ఇబ్బందులు కలుగకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

అభివృద్ధి జరగడం లేదు



పదేళ్లుగా గ్రామంలో రోడ్లు కానీ కాల్వలు కాని నిర్మించ లేదు. 64వ డివిజన్ కార్పొరేటర్, ఎమ్మెల్యే కానీ పట్టించుకోవడం లేదు. కేవలం ఎన్నికల్లో ఓట్ల కోసం మాత్రమే వస్తున్నారు. అనంతరం గ్రామానిన పట్టించుకున్న పాపన పోవడం లేదు.

– తొటిరెడ్డి నరోత్తమ్‌రెడ్డి, గ్రామవాసి

వర్షాకాలంలో ఇబ్బంది



మా గ్రామం 64వ డివిజన్‌లో ఉంది. మా గ్రామానికి కేవలం ఎన్నికల ఓట్ల కోసం మాత్రం వస్తున్నారు. ఆ తర్వాత అభివృద్ధి గురించి ఎవరూ పట్టించుకోవడం లేదు. వర్షాకాలంలో నడవడానికి ఇబ్బందిగా మారుతుంది.

– నర్ర రాజేందర్, గ్రామస్తుడు

గాంధీ, శాస్త్రికి ఘన నివాళి

వరంగల్ అర్బన్ : జాతిపిత మహాత్మాగాంధీ 156వ జయంతిని పురస్కరించుకుని గురువారం జీడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయంలోని మహానీయుడి విగ్రహానికి నగర మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ చాహత్ బాజ్‌పేయ్‌లు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

కాజీపేట రూరల్ : నిరుపేద కుటుంబం నుంచి దేశ రెండో ప్రధానిగా ఎదిగి దేశానికి, దేశప్రజలకు నిస్వార్థంగా సేవలు అందించిన లాల్‌బహదూర్ శాస్త్రి జీవితం అందరికి ఆదర్శనీయమని రైల్వే జేఏసీ కన్వీనర్ దేవులపల్లి రాఘవేందర్, చైర్మన్ కోండ్ర నర్సింగరావు అన్నారు.

హన్మకొండ: భరతమాత ముద్దుబిడ్డలు మహాత్మా గాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి అని బీఆర్‌ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. గురువారం హనుమకొండ బాలసముద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో మహాత్మాగాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి జయంతిని జరుపుకున్నారు. వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళి అర్పించారు. వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ గాంధీ చూపిన సత్యం, అహింస మార్గాలు సదా ఆచరణీయమని అన్నారు.

వరంగల్ చౌరస్తా : వరంగల్ స్టేషన్ రోడ్ లోని మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గురువారం విగ్రహానికి టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్ ప్రకాశ్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

హన్మకొండ : హనుమకొండలోని గాంధీనగర్‌లో జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలు జరుపుకున్నారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి ఈ.వి.శ్రీనివాస్‌రావు, గాంధీనగర్ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు చెరుకు వెంకట రాజిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.



హనుమకొండ : గాంధీనగర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాయి రాజేందర్ రెడ్డి



హన్మకొండ : నివాళులర్పిస్తున్న వినయ్ భాస్కర్



కేయూలో నివాళులర్పిస్తున్న రిజిస్ట్రార్ రామచంద్రం



వరంగల్ అర్బన్ : గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న మేయర్ సుధారాణి, కమిషనర్



కాజీపేట : ప్రశాంత్‌నగర్‌లో నివాళులర్పిస్తూ..



కాజీపేట రూరల్ : రైల్వే కాలనీలో శాస్త్రి జయంతిలో పాల్గొన్న రైల్వే జేఏసీ నాయకులు



హసన్‌పర్తి: గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న వాసవీ క్లబ్ సభ్యులు



వరంగల్ అర్బన్ : వరంగల్ స్టేషన్ రోడ్డులో ..

ప్రతాపరుద్రుడికి ఘన నివాళి



ఖిలా వరంగల్ : కాకతీయ రాణి రుద్రమాదేవి మనవడు (కుమార్తె కొడుకు) కాకతీయ రాజ వంశానికి చెందిన చివరి రాజైన ప్రతాపరుద్రుడికి గురువారం వరంగల్ శివ విఘ్నేశ్వర దేవాలయం ఉత్సవ కమిటీ ప్రతినిధులు నివాళులర్పించారు. ముఖ్య అతిథులుగా గజ్జెల శ్యామ్, అచ్చ వినోద్‌కుమార్ హాజరై ప్రతాపరుద్రుడి ఫ్లెక్సీకి పూల మాలవేసి నివాళులర్పించారు. మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ మురళీధర్‌రావు ఆర్థికసహకారంతో పడమరకోట మెట్టు దర్వాజ వద్ద ప్రతాపరుద్రుడి విగ్రహం ఏర్పాటుకు దేవాలయ కమిటీ పేర్కొంది. కార్యక్రమంలో దేవేందర్, రమేశ్, శ్రీను, అనిల్, వేణు, రంజిత్ పాల్గొన్నారు.